
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
05.01.2024
సంపుటి:2 సంచిక:76

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# పండుగ ముందే.. పదవుల భర్తీ!



- కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పోస్టుల సంక్రాంతి కానుక?
- సీరియస్‌గా ఫోకస్‌పెట్టిన హస్తం పార్టీ రాష్ట్ర నాయకత్వం
- సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్‌తో మొదలైన కోలాహలం
- హైకమాండ్‌తో చర్చించేందుకే వెళ్లినట్లు జోరుగా చర్చ
- త్వరలోనే పదవులపై ఫైనల్ డెసిషన్ తీసుకునే ఛాన్స్
- సీఎం లక్కీ నంబర్ 9 వచ్చేలా.. ముందుగా 27 లేదా 36 భర్తీ
- ఆ తర్వాతే విదేశీ పర్యటనకు వెళ్లనున్న రేవంత్‌రెడ్డి

“ తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... జోష్‌గా ముందుకెళ్తోంది. దశాబ్ధ కాలం తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో చాలా మంది నేతలు, కార్యకర్తలు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకుంటున్నారు. ఇప్పటికే వారు పార్టీ ముఖ్య నేతలు, వారి గాడ్‌ఫాదర్స్ వద్ద ప్రపోజల్స్‌కూడా పెట్టుకున్నట్లు తెలిసింది. దీనిపై ఫోకస్‌పెట్టి రాష్ట్ర నాయకత్వం ఢిల్లీ పెద్దలతో కూడా ప్రాథమికంగా చర్చలు జరిపింది. అయితే సంక్రాంతి లోపే ఈ పదవులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీకి వెళ్లారన్న చర్చ సాగుతోంది. వీటితో పాటు ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపుపైనా పార్టీ హైకమాండ్‌తో చర్చించనున్నట్టు సమాచారం. మొదటి దఫా సీఎం రేవంత్ రెడ్డి లక్కీనంబర్ 9 వచ్చేలా.. 27, 36 కార్పొరేషన్‌పదవులు కేటాయించే అవకాశం ఉంది. సంక్రాంతి లోపే నామినేటెడ్‌పదవులను భర్తీ చేసి అనంతరం సీఎం దావోస్‌పర్యటనకు వెళ్తారని చర్చ సాగుతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల భర్తీ కోలాహలం మొదలైంది.

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
పదేండ్లుగా అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ పార్టీ కోసం పనిచేసిన నేతలకు సంక్రాంతి కానుకగా నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కాంగ్రెస్‌ప్రభుత్వం భావిస్తోంది. అంతే కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కోస్థానం నుంచి చాలా మంది పోటీ పడ్డారు. వారిని నామినేటెడ్‌పదవులు ఇస్తామని బుజ్జగించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 54కు పైగా కార్పొరేషన్ చైర్మన్‌పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటికి తోడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలతో పాటు పలు స్థానాలకు బై ఎలక్షన్స్‌జరిగే అవకాశం ఉంది. ఇవే కాకుండా ఆరు మంత్రుల బెర్త్ లు కూడా భర్తీ చేయాల్సి ఉంది. వీటన్నింటి నేపథ్యంలో పార్టీలోని సీనియర్ నేతలు వీటిపై ఫోకస్ పెట్టారు. గెలిచిన వారితో పాటు ఓడిపోయిన నేతలు కూడా వారి స్థాయికి తగ్గట్టుగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.
ప్రధానంగా ఎమ్మెల్సీ పదవుల కోసం సీనియర్ నేతలు ఎక్కువగా పోటీ పడుతున్నారు. ఈ లిస్టులో చూస్తే మధుయాష్కీగౌడ్, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, ఫిరోజ్ ఖాన్, అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, మైనంపల్లి, ప్రతాప్ రెడ్డి, జంగా రాఘవ రెడ్డి, పటేల్ రమేశ్ రెడ్డితో పాటు చాలా మంది నేతలు ఉన్నారు. ఇక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలుగా గెలిచిన మల్ రంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, లాంటి వారు మంత్రి పదవులపై కన్నేశారు.
ఇక పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ చాలా ఏండ్లుగా పార్టీ కోసమే పని చేస్తున్న నేతలు, కార్యకర్తలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్యారాచూట్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీ కోసమే నిరంతరం పని చేసిన వారిని గుర్తించే అవకాశం ఉంది. అంతేకాకుండా నామినేటెడ్ పదవుల్లో అమర వీరుల కుటుంబాలకు కూడా అవకాశం ఇవ్వొచ్చని తెలుస్తోంది. ఇదిలా ఉంటే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులు రెండు ఖాళీగా ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్‌పార్టీ ఆ రెండు స్థానాలకు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించి గవర్నర్‌కు పంపగా ఆమె తిరస్కరించారు. దీంతో వారిద్దరూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు నిర్ణయం వెలువడితే ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు ప్రముఖ కవి అందెశ్రీ పేర్లను ఆ స్థానాల్లో ప్రతిపాదించనున్నట్లు కూడా కాంగ్రెస్ సర్కార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా ఉన్న పల్లా వెంకట్‌రెడ్డి లు ఎమ్మెల్యేలుగా ఎన్నికవడంతో మండలి పదవులకు రాజీనామా చేశారు. దీంతో ఈ రెండు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఈ విషయాలన్నింటిపై

..మిగతా 2 లో



# రాహుల్ గాంధీ ‘టూర్ 2.0’ కు శ్రీకారం..

- భారత్ ‘జోడో న్యాయ్ యాత్ర’ గా నామకరణం
- 15 రాష్ట్రాలను కలుపుతూ, 6700 కి.మీ..
- ఈ నెల 14 న ప్రారంభించనున్న మల్లికార్జున ఖర్గే

విశాల భారతి, స్టేట్ బ్యూరో:
లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ మళ్లీ భారత్ యాత్ర చేయాలని భావిస్తున్నారు. జనవరి 14 నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర పేరు ‘భారత్ జోడో న్యాయ యాత్ర’గా నామకరణం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు. గతంలో ఈ యాత్రకు 'భారత్ న్యాయ యాత్ర' అని పేరు పెట్టారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ మళ్లీ భారత్ యాత్ర చేయాలని భావిస్తున్నారు. జనవరి 14 నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర పేరు ‘భారత్ జోడో న్యాయ యాత్ర’గా నామకరణం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత జైరాం రమేష్ వెల్లడించారు. గతంలో ఈ యాత్రకు ‘భారత్ న్యాయ యాత్ర’ అని పేరు పెట్టారు. మణిపూర్

..మిగతా 2 లో



# మళ్లీ చలి పంజా..

- రాష్ట్రాన్ని కమ్మేస్తున్న పొగమంచు
- పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ
- జాగ్రత్తలు పాటించాలన్న అధికారులు



..మిగతా 2 లో

# లైన్ దాటితే కఠిన చర్యలు

- పార్టీ ప్రజాప్రతినిధులకు కేటీఆర్ హెచ్చరికలు
- పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సూచనలు



# నాన్న అడుగుజాడల్లో నడుస్తా

- రాహుల్ ను ప్రధాని చేయడమే ఆయన కల
- వైఎస్సార్ బిడ్డగా ఆ మహానేత కలను నెరవేరుస్తా
- కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్టీపీ అధినేత షర్మిల
- షర్మిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ‘ఖర్గే’
- తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశానని ప్రకటన

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
‘వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నడుస్తున్నా. దేశంలో అతిపెద్ద లౌకిక పార్టీ కాంగ్రెస్. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో వైఎస్సార్‌తెలంగాణ పార్టీ పోటీ చేయలేదు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడడం మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తా. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా కృషిచేస్తా’ అని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం ఢిల్లీలోని కాంగ్రెస్‌కార్యాలయంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేశారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమెకు కాంగ్రెస్‌పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బుధవారం విజయవాడ నుంచి ఢిల్లీ

..మిగతా 2 లో



# రేవంత్ ఆస్తి ఎంతో నా ఆస్తి ఎంతో లెక్క తీద్దామా?

- కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు
- నా మీద వ్యక్తిగత దూషణలు ఎందుకు
- కేసీఆర్ను కాంగ్రెస్ ప్రభుత్వమే రక్షిస్తోంది
- 15 రోజుల్లోనే ఫార్మాసిటీ మీద ఎందుకు యూటర్న్ తీసుకున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

# అన్నా ఎలా ఉన్నావు?
## కేసీఆర్ ను పరామర్శించిన జగన్

- 45 నిమిషాలపాటూ మంతనాలు
- రాజకీయాలపై చర్చ?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి హైదరాబాద్ లోని నివాసంలో కేసీఆర్ ను పరామర్శించారు. తర్వాత దాదాపుగా 40 నిమిషాల పాటు ఇరువురు రాజకీయ అంశాలపై చర్చించుకున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ నేతలు ఎవరూ లేకుండా వారిద్దరే పలు అంశాలపై మాట్లాడుకున్నారని తెలుస్తోంది. కేసీఆర్, జగన్ మధ్య మంచి రాజకీయ సంబంధాలు ఉన్నాయి. ఉద్యమం సమయంలో జగన్ సమైక్యాంధ్రకు మద్దతుగా నిలిచిన సమయంలో రెండు పార్టీల మధ్య వివాదం ఏర్పడింది. జగన్ పరకాల పర్యటనకు వెళ్లిన సమయంలో రైల్వే స్టేషన్ లో టీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిస్థితి మారిపోయింది. ఏపీలో చంద్రబాబు నాయుడు సీఎం అయ్యారు.. తెలంగాణలోనూ ఆయన రాజకీయాలు చేస్తూండటంతో.. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా కేసీఆర్, జగన్ రాజకీయ స్నేహితులు అయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్



ను కలవడంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. ఓట్ల కోసమే కేసీఆర్‌ను జగన్ కలిశారని విమర్శలు చేశారు. వీళ్ల భేటీ వారి వ్యూహంలో భాగమే అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పార్టీని సిద్ధం చేసేందుకు సీపీఐ రాష్ట్ర సమితి సమావేశం గురువారం (జనవరి 4) నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కె.నారాయణ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు వారు ఏపీ పోలీసులు గొడవకు వచ్చినట్లుగానే... ఏపీ ఎన్నికల సమయంలోనూ ఇలాగే తనకు సహకరించాలని జగన్ కోరినట్లు నారాయణ విమర్శించారు. అప్పుడు నీకు సహకరించాను.. ఇప్పుడు మీరు నాకు సహకరించండి అని జగన్ అడిగారని, వచ్చారని నారాయణ విమర్శించారు.

# విభజన సమస్యలు పరిష్కరించండి

- హోం మంత్రి అమిత్‌షాతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలపై చర్చ
- పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి
- జలశక్తి మంత్రి షెకావత్‌కు సీఎం, ఉత్తమ్‌విన్నపం
- ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా సీఎం రేవంత్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా కొనసాగుతోంది. గురువారం ఆయన కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం రేవంత్..రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించారు. విభజన సమస్యలపై ప్రధానంగా భేటీ సాగినట్లు చెప్పారు. విభజన సమస్యలపై త్వరలోనే ఇద్దరు సీఎస్‌లను పిలిచి మాట్లాడతానని హోం మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ బ్యూరోల కోసం పెరిగిన జిల్లాలకు అనుగుణంగా ఐపీఎస్‌ల సంఖ్య పెంచాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన విభజన అంశాలు, నిధుల రాకపై చర్చించారు. ఆ తర్వాత కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌తో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పర్యావరణ, సాంకేతిక అనుమతులు ఇవ్వాలని వినతించారు. పాలమూరురంగారెడ్డికి జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్.. ఈ పర్యటనలో భాగంగా ఫైనాన్స్, హెల్త్, ఇరిగేషన్, పరిశ్రమలతో పాటు పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వ అధికారులతో భేటీ అయ్యారు. సీఎం రేవంత్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి ఉన్నారు. గురువారం ఉదయం ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీ చేపటనున్న భారత్ న్యాయ యాత్రపై లోక్ సభ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్నదానిపై చర్చించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, హాజరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు, పై ఎత్తుల విషయం, తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది.

# రాహుల్ గాంధీ 'టూర్ 2.0' కు శ్రీకారం..

మొదటిపేజీ తరువాయి

రాజధాని ఇంఫాల్ నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. జనవరి 14న మధ్యాహ్నం 12 గంటల నుంచి మొదలయ్యే ఈ యాత్రను.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జెండా ఊపి ప్రారంభిస్తారని జైరాం రమేశ్ తెలిపారు. ఈ పర్యటనలో రాహుల్ గాంధీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై తన అభిప్రాయాలను ప్రజలకు అందజేస్తారని చెప్పారు. 110 జిల్లాల మీదుగా.. 6,700 కిలోమీటర్ల మేర సాగనుంది ఈ యాత్ర. 15 రాష్ట్రాల గుండా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ బస్సు, కాలినడకన ప్రయాణించనున్నారు. ఈ యాత్రలో ఇండియా కూటమి నేతలను కూడా ఆహ్వానించనున్నట్లు జైరాం రమేశ్ తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర కింద 67 రోజుల్లో 6713 కి.మీ ప్రయాణం చేస్తారు. ఈ యాత్ర 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల గుండా సాగుతుంది. 100 లోక్‌సభ స్థానాలను చుట్టేస్తూ.. రాహుల్ గాంధీ యాత్ర ముంబైలో ముగియనుంది. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 2024 ఎన్నికల సన్నాహాలు, మణిపూర్‌ముంబై మధ్య రాహుల్ గాంధీ ప్రయాణం గురించి చర్చించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులందరూ హాజరయ్యారు.

ఇదిలావుంటే అంతకు ముందుకు రాహుల్ గాంధీ 4000 కి.మీల సుదీర్ఘ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టారు. యావత్ దేశ వాతావరణాన్ని మార్చి కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. ఆ యాత్ర పార్టీ చరిత్రలో, దేశ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిందన్నారు జైరాం రమేష్.

**రాహుల్ గాంధీ ప్రయాణ మార్గం.. భారత్ జోడో**

**న్యాయ యాత్ర రూట్ మ్యాప్**

- మణిపూర్‌లో 107 కి.మీ ప్రయాణంలో 4 జిల్లాలు కవర్ చేస్తారు.
- నాగాలాండ్‌లో ఈ యాత్ర 5 జిల్లాల గుండా 257 కి.మీ మేర సాగుతుంది.
- అస్సాం 833 కి.మీ ప్రయాణంలో యాత్ర 17 జిల్లాల్లో సాగుతుంది.
- అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 55 కి.మీ ప్రయాణంలో ఒక జిల్లాను కవర్ చేస్తారు.
- మేఘాలయలో రాహుల్ గాంధీ 5 కి.మీ ప్రయాణించి ఒక జిల్లా గుండా వెళతారు.
- పశ్చిమ బెంగాల్‌లో 523 కి.మీ ప్రయాణం చేయాలి. ఈ యాత్ర 7 జిల్లాలకు చేరుకుంటుంది.
- రాహుల్ గాంధీ బీహార్‌లో 425 కిలోమీటర్ల సుదీర్ఘ యాత్రను చేపట్టి 7 జిల్లాలను కవర్ చేయనున్నారు.
- జార్ఖండ్ రాష్ట్రంలో ఈ యాత్ర 804 కి.మీ ప్రయాణంలో 13 జిల్లాలకు చేరుకుంటుంది.
- ఒరిస్సాలో 341 కి.మీ పొడవు ఈ యాత్ర ఉంటుంది. ఒరిస్సాలో 4 జిల్లాల గుండా వెళుతుంది.
- ఛత్తీస్‌గఢ్ 7 జిల్లాల గుండా 536 కి.మీ. ప్రయాణం సాగుతుంది.
- ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీ 1,074 కిలోమీటర్లు ప్రయాణించి 20 జిల్లాల గుండా వెళతారు.
- మధ్యప్రదేశ్‌లో 698 కి.మీ ప్రయాణం ఉంటుంది. 9 జిల్లాలకు చేరుకుంటుంది.
- రాజస్థాన్‌లో ఈ యాత్ర 128 కి.మీ దూరం ప్రయాణించి 2 జిల్లాల గుండా వెళుతుంది.
- గుజరాత్‌లో 445 కి.మీ మార్గం కవర్ చేస్తుంది. ఇది 7 జిల్లాల గుండా వెళుతుంది.
- మహారాష్ట్రలో ప్రయాణం 480 కి.మీ. ఇది 6 జిల్లాల గుండా వెళుతుంది.

# పండుగ ముందే.. పదవుల భర్తీ!

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌తో చర్చించనున్నట్లు సమాచారం..

ఏది ఏమైనా.. కీలకమైన ఈ పదవులన్నీ ఈ సంక్రాంతి లోపే పూర్తి చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల మేరకు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. నేతలకు గుర్తింపునిస్తే మరింత ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోందని మెజారిటీ పార్టీ నాయకులు పీసీసీ మీటింగ్‌లో చెప్పారని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే నామినేటెడ్ పదవులు దక్కించుకునే నేతలెవరో త్వరలోనే తేలిపోయే అవకాశం ఉంది.

# లైన్ దాటితే కఠిన చర్యలు

- **పార్టీ ప్రజాప్రతినిధులకు కేటీఆర్ హెచ్చరికలు**
- **పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సూచనలు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ నేతలంతా కలిసి పని చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ నేతలు ఎవరైనా లైన్ దాటితో ఊరుకోబోమని హెచ్చరించారు. లీడర్లు కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని సూచించారు. ఎమ్మెల్యేలు మారబోతున్నారంటూ.. స్థానిక నేతలు మారబోతున్నారని తప్పుడు ప్రచారం సాగుతోందని.. ఎవరూ ఆ మైండ్ గేమ్ లో పడొద్దని సూచించారు. పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా నాయకులు గురువారం కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌పై వస్తున్న అవిశ్వాస తీర్మానం పూర్తి అబద్ధమని , పూర్తి పదవికాలం పాటు ఆమెనే కొనసాగుతారని జడ్పీటీసీలు కేటీఆర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీ చైర్మన్, జిల్లా పరిషత్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.

# నాన్న అడుగుజాడల్లో నడుస్తా

మొదటిపేజీ తరువాయి

చేరుకున్న షర్మిల గురువారం ఉదయం తన భర్త అనిల్‌తో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్‌లో చేరారు.

**ఏ బాధ్యత అప్పగించినా శక్తివంచన లేకుండా పనిచేస్తా: షర్మిల**

వైఎస్సార్‌తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందని వైఎస్ షర్మిల అన్నారు. నేటి నుంచి కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీ ఒక భాగమని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఏఐసీసీలో పదవి ఇస్తారా? ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా? అనే దానిపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

**కనిపించని తెలంగాణ నేతలు..**

షర్మిల చేరిక సందర్భంగా వేదికపై తెలంగాణ నేతలు ఎవరూ కనిపించలేదు. ఏఐసీసీ ఆఫీసులోనే సీఎం రేవంత్ రెడ్డి సహా టీ కాంగ్రెస్ నేతలు ఉండిపోయారు. ఎవరూ వేదికపైకి రాలేదు. కాంగ్రెస్ వైఎస్సార్టీపీ విలీనానికి టీపీసీసీ నేతలు దూరంగా ఉండటం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. వేదికపై ఏపీసీసీ చీఫ్ రుద్రరాజు సహా సీనియర్ నేతలు మాత్రమే కనిపించారు. ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ నేతృత్వంలోనే విలీనం, షర్మిల చేరిక కార్యక్రమం జరిగింది.

**షర్మిల రాకను నిరాకరించిన తెలంగాణ నేతలు**

షర్మిల తెలంగాణ రాజకీయాల్లోకి రావడానికి కాంగ్రెస్ నేతలు అంగీకరించలేదు. ఆమె వల్ల సమస్యలు వస్తాయని అనుకున్నారు. అందుకే తెలంగాణలో ఎన్నికలకు ముందు విలీన ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు విలీన ప్రక్రియకు హాజరు అయితే షర్మిలకు తెలంగాణలో బాధ్యతలు ఇస్తారేమోనన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుందని.. అందుకే వెళ్లాల్సిన అవసరం లేదన్నట్లుగా ఆ నేతలు ఉండిపోయారని తెలుస్తోంది. ఈ పరిణామంతో షర్మిల ఏపీ రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉంటారని సంకేతాలు పంపినట్లయింది. అయితే ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు షర్మిల మద్దతు తెలిపారు. కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలకూడదని బరిలో నుంచి తప్పుకున్నారు. తాను పోటీ చేయకపోవడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెబుతున్నారు. అయితే ఆమె పార్టీ విలీనంపై మాత్రం .. తెలంగాణ నేతలు ఎవరూ ఆసక్తి చూపించ లేదు.

షర్మిల ఈ ఎన్నికల్లో తెలంగాణలో పోటీకి దూరంగా ఉన్నారు. దీనికి ముందే కాంగ్రెస్ లో విలీనం ప్రక్రియ కూడా జరగలేదు. ఒకవేళ కాంగ్రెస్ లో షర్మిల పార్టీ విలీనమై.. ఆమెను తెలంగాణలో ప్రచారానికి తిప్పి ఉంటే.. ఈ అవకాశాన్ని బీఆర్ఎస్ చక్కగా ఉపయోగించుకునేది. తెలంగాణను వ్యతిరేకించిన వైఎస్ కూతురు వస్తోంది అంటూ ప్రచారం చేసేవారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ లాంటి వారు ఇలాంటి అవకాశం కోసమే కాచుకుకూర్చుని ఉన్నారు. షర్మిల సొంతంగా పోటీ చేసినా ఇదే ప్రచారం చేసేవారే. అయితే, దీనికి అవకాశం ఇవ్వకుండా చేశారు రేవంత్. టీపీసీసీ చీఫ్ గా ఆయన షర్మిల పార్టీ విలీనాన్ని వ్యతిరేకించారని చెబుతారు. ఒకవేళ ఏదైనా ఉంటే ఎన్నికల తర్వాత చూసుకుందాం అని హైకమాండ్‌కు చెప్పారని అంటారు.

ఇప్పుడు ఎన్నికల తర్వాత విలీనం చేసినా తెలంగాణపై షర్మిల ముద్ర వద్దని.. ఏపీలో రాజకీయాలకు కావాల్సిన సహకారం అందిస్తామని చెప్పి ఉంటారని అంటున్నారు. విలీనం ఆగిపోయినా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లాంటి వారు షర్మిలను ఎన్నికల బరి నుంచి వైదొలగేలా చేయగలిగారు. ఆమె రాజకీయ భవిష్యత్‌కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఒప్పించారు. దీంతో కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బ తీయకూడదనే ఉద్దేశ్యంతోనే తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదని షర్మిల ప్రకటించారు. ఇప్పుడు పార్టీలో విలీనం చేసినా .. తెలంగాణకు మాత్రం దూరంగా ఉండాలని సంకేతాలు పంపారు.

# ప్రతీ శాఖను బలోపేతం చేయాలి

- **పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క**
- **ఇంజనీరింగ్ శాఖపై సమీక్ష**



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ ప్రభుత్వంలోని ప్రతీశాఖను బలోపేతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. గురువారం సెక్రటేరియట్ లో స్త్రీ, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో మంత్రి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రి సీతక్కకు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా పనుల పురోగతిని వివరించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అణగారిన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో, వారి జీవన ప్రమాణాలు పెంపొందించడంలో గ్రామీణ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి అన్నారు. ఈ రోడ్ల నిర్మాణంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. అలాగే అన్ని గ్రామీణా ప్రాంతాలకు, తండాలకు మండల కేంద్రాల నుండి రోడ్ల అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంజీఎస్‌వై, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లాంటి వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పొంది సమర్థవంతంగా వాటిని వినయోగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించినందున 2014 నుంచి నాబార్డు నిధులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పనులకు పొందలేకపోయారని, ఈ సందర్భంగా పంచాయతీరాజ్ పనులకు నాబార్డు నుండి నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నాసిరకమైన పనులు చేయకూడదని, అలాచేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పిఆర్ ఇంజినీరింగ్ విభాగం యొక్క నిబద్ధత మరియు సామర్థ్యాలపై మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. సవాళ్లను అధిగమించడానికి, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పించడంలో అందరూ సహకరించాలని కోరారు. శాఖాపరమైన సమస్యలు, పెండింగ్ బిల్లుల విషయాన్ని గౌరవనీయులైన సిఎం దృష్టికి తీసుకెళ్తానని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

## అధికారం పోయిందనే అక్కసు బీఆర్ఎస్‌లో కనిపిస్తోంది

అధికారం పోయిందనే అక్కసు.. బీఆర్ఎస్‌లో కనిపిస్తుందన్నారు మంత్రి సీతక్క. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గడీలా పాలన కాదు..గల్లీ బిడ్డల పాలన కావాలని ప్రజలు కోరుకున్నారని, ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించడానికే 35 రోజులు తీసుకుంది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రజలు ధైర్యంగా ఉన్నారని, ధైర్యం కోల్పోయింది బీఆర్ఎస్ నేతలేనని ఆమె విమర్శించారు. ప్రమాణ స్వీకారం చేసింది డిసెంబరు 7న అని, 9వ తేదీనే రెండు పథకాలు అమలు చేశామన్నారు మంత్రి సీతక్క. ఒకే సారి రుణమాఫీ అన్నారు.. ఐదేళ్లు చేశారు కేసీఆర్ అని, పదేళ్లు దోచుకున్న 420 లు మీరు అని ప్రజలు గుర్తించే ఓడగొట్టారన్నారు. తమది గడీల పాలన కాదని... గల్లీ బిడ్డల పాలన అనీ అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోందని దీనిని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోవడం లేదన్నారు.



# రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదు

- **అద్దె బస్సుల యజమానులతో చర్చలు సఫలం**
- **యధావిధిగా అద్దె బస్సులు నడుస్తాయి**
- **సంక్రాంతికి స్పెషల్ బస్సులు**
- **ఆర్టీసీ ఎండీ సజ్జనార్**

**విశాలభారతి,హైదరాబాద్:** అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారం రోజుల్లో అద్దె బస్సు ఓనర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు.రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అద్దె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడుపమని స్పష్టం చేశారు.

# రజక, నాయిబ్రాహ్మణ సంక్షేమానికి కృషి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** రజక, నాయీ బ్రాహ్మణులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రజక, నాయీ బ్రాహ్మణులకు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం 2021-22 ఫైనాన్షియల్‌ఇయర్ నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్ లు, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. వాషర్ మెన్ లో లబ్ధిదారుల సంఖ్య 76,060 కి 78.55 కోట్లు, నాయి బ్రహ్మణ లకు 36,526 మంది లబ్ధిదారులకూ సంబంధించిన 12.34 కోట్ల రూపాయలను 03.01.2024 నాటి వారికీ డిస్కం లకి బకాయిలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే.. ఆర్థిక శాఖ బడ్జెట్ ను విడుదల చేయాలని బీసీ మంత్రిత్వ శాఖ అభ్యర్థించబడిందని ఆయన వెల్లడించారు. లాండ్రీలు, ధోబీ ఘాట్ లు మరియు హెయిర్ కటింగ్ సెలూన్‌లకు విద్యుత్ సరఫరాను డిస్‌కనెక్ట్ చేయవద్దని బీసీ మంత్రిత్వ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రజక, నాయి బ్రాహ్మణ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సెలూన్ లకి, లాండ్రి, ధోబీ ఘాట్ లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరు.. ఎవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామినిచ్చారు. ఇదిలా ఉంటే.. సెలూన్లకు, ధోబీఘాట్లకు గత ప్రభు త్వం ఇచ్చిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్తును యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వానికి నాయీబ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణతోపాటు పలువురు నాయకులు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నాయీ బ్రాహ్మణులు ఎదురొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో నాయీబ్రాహ్మణ సమాజంతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై మాట్లాడతామని మంత్రి హామీ ఇచ్చినట్టు సంఘం నేతలు వెల్లడించారు. అయితే.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ చలి పంజా..

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. ఉత్తర భారతం నుంచి తెలంగాణ మీదుగా వీస్తున్న చలిగాలుల కారణంగా చలి గాలులు పెరిగాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాత్రిపూట చలి ఎక్కువగా ఉండగా, పగటిపూట ఎండ తీక్షణంగా ఉంటుంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. గురువారం ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపు స్వల్పంగా గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో రేపు ఉదయం కొన్ని జిల్లాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కుమ్రం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించారు.ఈ జిల్లాల్లో ఉదయం పూట పొగమంచు కమ్ముకునే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.

హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 28 డిగ్రీలు, 17 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 8 కి.మీ వేగంతో ఆగ్నేయ దిశగా వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ట ఉష్ణోగ్రత 27.4 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీలుగా నమోదైంది. గాలి తేమ 80 శాతంగా నమోదైంది. ఇక మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలోని యానాంలో ఈశాన్య, తూర్పు దిశల్లో గాలులు వీస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తూర్పు, ఆగ్నేయ దిశల్లో గాలులు వీస్తున్నాయని చెప్పారు. దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రేపు ఉత్తర కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగా ఉంటుందని, రాయలసీమలో కూడా వర్షాలు కురిసే అవకాశం లేదని చెప్పారు. అయితే ఒకటి రెండు చోట్ల పొగమంచు కురిసే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికల నగారా..

- **2 ఎమ్మెల్సీ స్థానాలకు ఎలక్షన్ షెడ్యూల్**
- **జనవరి 11న నోటిఫికేషన్ రిలీజ్**
- **29న ఎన్నికలు, అదే రోజు ఫలితాలు**



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు ఎన్నికల సంఘం గురువారం ఎలక్షన్‌షెడ్యూల్ రిలీజ్‌చేసింది. జనవరి 29న ఆ రెండు స్థానాలకు పోలింగ్ జరుగనుంది. ఇటీవల తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీలుగా ఉన్న బీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా లేఖలు సమర్పించారు. దీంతో ఆ రెండు స్థానాలకు ఖాళీ ఏర్పడింది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 11న నోటిఫికేషన్, 29న పోలింగ్ జరనుంది. అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు.

వాస్తవానికి పాడి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరి పదవీకాలం 2027 నవంబరు 30 వరకూ ఉంది. కానీ ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు పదవులకు రాజీనామా చేయడంతో ఇప్పుడు ఉప ఎన్నిక అనివార్యమైంది. కొత్తగా ఎమ్మెల్సీలు ఎన్నికైనా అప్పటి వరకే కొనసాగనున్నారు. నోటిఫికేషన్ వెలువడడంతోనే నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. జనవరి 18 వరకు నామినేషన్లను దాఖలు చేసుకునే అవకాశముంది. జనవరి 22న నామినేషన్లను ఉపసంహరించుకోడానికి ఆఖరి గడువు విధించారు. జనవరి 29న పోలింగ్ నిర్వహిస్తారు.

**ఎన్నికల షెడ్యూల్..**

నోటిఫికేషన్ రిలీజ్ - జనవరి 11, 2024
నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం - జనవరి 11, 2024
నామినేషన్ల దాఖలుకు తుది గడువు - జనవరి 18, 2024
స్క్రూటినీ ప్రక్రియ - జనవరి 19, 2024
నామినేషన్ల ఉపసంహరణకు గడువు - జనవరి 22, 2024
పోలింగ్ తేదీ - జనవరి 29, 2024
పోలింగ్ సమయం- ఉ. 9.00 గం. నుంచి సాయంత్రం. 4.00 గం. వరకు
ఫలితాలు - జనవరి 29, 2024 పోలింగ్ అనంతరం.

# రేవంత్ ఆస్తి ఎంతో నా ఆస్తి ఎంతో లెక్క తీద్దామా?

- **కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు**
- **నా మీద వ్యక్తిగత దూషణలు ఎందుకు**
- **కేసీఆర్ను కాంగ్రెస్ ప్రభుత్వమే రక్షిస్తోంది**
- **15 రోజుల్లోనే ఫార్మాసిటీ మీద ఎందుకు యూటర్న్ తీసుకున్నారు**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ఎంక్వైరీ కోరడం లేదని ప్రశ్నించారు. తన మీద కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణకు దిగడం సరికాదని చెప్పారు. కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రభుత్వమే రక్షిస్తోందని చెప్పారు. తన ఆస్తి ఎంతో.. రేవంత్ ఆస్తి ఎంతో లెక్క తీద్దామన్నారు. గురువారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ ప్రభుత్వం మీద నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తుంటే కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆస్తులు సంపాదించారో తనకు తెలుసని చెప్పారు. ముఖ్యమంత్రి జీవిత చరిత్ర మొత్తం తనకు తెలుసన్నారు. కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని సరికాదన్నారు. కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ దమ్ముంటే నిరూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీయే కేసీఆర్ కు బినామీగా పనిచేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు సీబీఐ రాకుండా కేసీఆర్ చట్టం చేశారని... లేకుంటే కేంద్రమే సీబీఐ విచారణ జరిపేదని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లోనే ఫార్మా సిటీపై యూ టర్న్ ఎందుకు తీసుకున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలు చేసిన లాబియింగ్ కు రేవంత్రెడ్డి లొంగిపోయారని ఆరోపించారు. అభయ హస్తం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. దరఖాస్తు అవసరం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సం సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# తెలంగాణలో 'నంబర్ వన్ 420' కేసీఆర్

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ 420 కేసీఆర్ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కేసీఆర్ మోసగాడు అని అందరూ మోసగాళ్లు అనుకుంటే ఎట్లా కేటీఆర్' అని జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. నెల రోజులోనే హామీలని అమలు చేయలేదని కాంగ్రెస్ 420 అని కేటీఆర్ అనడం ఆశ్చర్యంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మొదటగా దళితులని మోసం చేసారని ఆయన వ్యాఖ్యానించారు. దళితులకు మూడు ఎకరాల భూమి అని మరోసారి మోసం చేశారని, మీరు ఇచ్చిన హామీలని ఒకసారి నెమరవేసుకోండి కేటీఆర్ అని జీవన్ రెడ్డి చురకలు అంటించారు. 9 సంవత్సరాల్లో నగరంలో తప్ప ఎక్కడైన ఇళ్ళు కట్టారా ..? అని ఆయన ప్రశ్నించారు. మేము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళకు ఉచిత బస్ ప్రయాణం కలిపించామని ఆయన వెల్లడించారు. మేము ఇచ్చిన హామీలని నెరవేర్చడానికి మూడు వారాలనే దరఖాస్తులు తీసుకుంటున్నామని, గిరజనులని, దళితులని మోసం చేసింది బీఆర్ఎస్ అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.అంతేకాకుండా.. 'బీఆర్ఎస్ పెట్టి తెలంగాణ పదాన్ని ఉచ్చరించే నైతిక హక్కు కెసిఆర్ కోల్పోయారు.. కేసీఆర్ సీఎం అయిన మొదటి నెలలో సీలేరు పవర్ ప్రాజెక్టు ,భద్రాద్రి ఏడు మండలాలని ఆంధ్రప్రదేశ్‌కి అప్పచెప్పారు.. కాంగ్రెస్ ప్రజలకి ఇచ్చిన హామీలని నెరవేర్చి తీరుతుంది.. తెలంగాణ హక్కులని పరిరక్షించేది కాంగ్రెస్.. కేసీఆర్ అవినితి బయటపడుతుంది అని కాళేశ్వరం ప్రాజెక్ట్ కి జాతీయ హోదా అడగలేదు.. ప్రతిపక్ష హోదాని కాపాడుకోండి.. అది తన్నుకుపోవడానికి మీ పక్కన సిద్ధంగా ఉన్నారు.. జ్యుడీషియల్, సీబీఐ ఏదీ పెద్దది కిషన్ రెడ్డి.. కవితని కాపాడినట్లు కాపాడాలని చూస్తున్నారు.. మేము 15 పార్లమెంట్ స్థానాలని కైవసం చేసుకోవడం లక్ష్యంగా ముందుకి వెళుతున్నాం.. కిషన్ రెడ్డి ముందు మీ స్థానం కాపాడుకోండి.. షర్మిల చేరిక కాంగ్రెస్ కలిసి వస్తుంది.. జగన్, కేసీఆర్ భేటీలో రాజకీయం ఉంటుంది.. కాంగ్రెస్ లో షర్మిల చేరిక ఎంత ప్రభావం ఉంటుందో జగన్, కేసీఆర్ చర్చించుకోవచ్చు..' అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# సమస్యలను తెలుసుకున్న బండి రమేష్

**అవినీతికి,కబ్జాలను సహించేదని స్పష్టం**

**కుకట్ పల్లి: విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా బేగంపేట అల్లాపూర్ డివిజన్లో ఆయన పాల్గొని ప్రజా అవసరాలు,సమస్యల వివరాలను తెలుసుకున్నారు, అధికారులు సహకరిస్తున్నారా లేదా అని పలువురు మహిళలను అడిగి ఆరాతీశారు, అధికారులు సహకరించకపోతే తమకు నేరుగా ఫోన్ చేయాలని బండి రమేష్ మహిళలకు తెలిపారు. ఐతే బేగంపేటలోని కొంతమంది భూదందాలు చేస్తున్నారని అదేవిధంగా కూల్చి వేయిస్తున్నారని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు,ఎంతటి వారు అయినా సరే పేదల ఇల్లు కూల్చివేస్తే సహించేది లేని లేదని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. బెదిరింపులకు పాల్పడితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట్ రమేష్,కోప్పి శెట్టి దినేష్ కుమార్ , సతీష్ రెడ్డి విట్టల్ రెడ్డి ,నరసింహ యాదవ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం

- జనవరి 6 లోపు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి
- మాజి మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:**




తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, నిరంతరం పేదల పక్షాన నిలబడి, వారి సమస్యలపై పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలం కాసరాబాద గ్రామం లో జరిగిన అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఈ నెల ఆరవ తేది వరకు తప్పని సరిగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామిలను వంద రోజుల వ్యవధిలోనే అమలు చేయడం జరుగుతుందని, కాబట్టి ప్రజలు తమ గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తరువాత, ఇప్పటివరకు ఆరు కోట్ల యాభై లక్షల మంది మంది ఆర్టిసి బస్సులలో ప్రయాణించారని ఆయన అన్నారు. రేషన్ కార్డులు లేని వారి నుండి మళ్లీ ఒకసారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, గత పదేళ్ల నుండి రేషన్ కార్డు లు ఇవ్వలేదని, పెన్షన్ లు ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని ఆయన అన్నారు. ప్రజలు తప్పులు లేకుండా దరఖాస్తు లు నింపి ఇవ్వాలని, రశీదును జాగ్రత్త పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, జెడ్పిటిసి జీడి భిక్షం, గ్రామ సర్పంచ్ కొల్లు రేణుక నరేష్, పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు చింతమల్ల రమేష్, మాజీ సర్పంచ్ సంకరమద్ది వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమరం రెడ్డి**

**శాలిగౌరారం, విశాలభారతి:** మండలంలోని తక్కలపాడు గ్రామానికి చెందిన తీర్పాటి మల్లయ్య మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదల నరేందర్ రెడ్డి గురువారం మల్లయ్య భౌతికఖాయనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,తమ ప్రగాఢ సానుభూతి తంతాపాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తీరుపాటి మల్లయ్య, కట్టంగూరి సురేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు జానయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో రాణించాలి

**సూర్యాపేట, విశాలభారతి:** గండూరి కృపాకర్ సమాజసేవలో రాణించి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు మిత్రులు కొనియాడారు. గురువారం బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా 45వ వార్డులో పలువురు మిత్రులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సమాజసేవ కార్యక్రమంలో నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి తన వంతుగా సహకరిస్తున్న గండూరి కృపాకర్ భగవంతుడు దయతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, బజ్జీలు శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తేరటపల్లి సతీష్, వంగవీటి రమేష్, యామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు

**కాంగ్రెస్ నాయకుడు మారిశెట్టి మల్లేష్**



**తుంగతుర్తి, విశాల భారతి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. ఆరు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని, ప్రతిపక్షాలు ఉలిక్కిపడాల్సిన పనిలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారిశెట్టి మల్లేశ్అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్మీట్ లో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. పదేళ్ల తర్వాత డిసెంబర్ 3న నిజమైన తెలంగాణ వచ్చిందని ప్రజలు భావిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి వంటి పేదల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చామని ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదలను సంపన్నులను చేస్తాయని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షల వరకు పెంచి ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పినా ప్రతిపక్షాలు ఓపిక లేని ఉలిక్కిపాటు ఎందుకో ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవచేశారు. దొంగ హామీలు ఇచ్చి పదేళ్ళు బీఆర్ఎస్ అధికారంలో ఉండి పీకి కట్టలు కట్టారా ఒక్క పేదోడికైనా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ఉట్టిమీద పథకాల లాగా ఉండే బీఆర్ఎస్ పాలన చెప్పుకోవడానికి తప్ప ఏ పేదోడికి చెందలేదన్నారు. కేసిఆర్ చేసిన అవినీతి, దొరల పాలన వద్దని ప్రజలు గద్దె దించినా ఇంకా అహంకారం తగ్గలేదన్నారు. ప్రజలు కోరి తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు.



# ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం

- ఆర్డిఓకు వినతి
- ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆరోపణ

**రామన్నపేట, విశాలభారతి:** మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పదిమంది ఎంపీటీసీ సభ్యులు గురువారం చౌటుప్పల్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా , అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధుల దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు అందువలన మేము పదిమంది ఎంపీటీసీలము రామన్నపేట మండల కేంద్రంలో సమావేశమై ఆమెపై అవిశ్వాసము ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని వారు తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ ఆధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులున్నారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట, విశాలభారతి:** ప్రభుత్వ వైద్య శాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ వైద్యాధికారును ఆదేశించారు. గురువారం స్థానిక 12 వార్డు అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని, ఓ.పి వివరాలను తెలుసుకున్నారు. అన్ని వైద్య కేంద్రాలలో మందుల కొరత ఉండొద్దని సూచించారు. ఓ.పి ఎక్కువగా పెరగాలని సూచించారు. కేంద్రంలోని పేషంట్లు సంగీత, హంజ లతో కలెక్టర్ వారి అరోగ్య సమస్య లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ కోసం వేచి ఉన్నామని వారు తెలిపారు. పట్టణ వైద్య శాలలో పాము కాటు, కుక్కకాటు మందులు అందుబాటులో ఉంచాలని సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసిస్టును మందుల వివరాలను ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా కలెక్టర్ ని ఇష్టంగా పరిశీలించారు. స్టాక్ వివరాలను కంప్యూటర్లో పరిశీలించారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని వైద్యులు వైద్య శాలలో ఉంటూ వైద్య సేవలందించాలని, డాక్టర్స్ కోసం పేషంట్స్ ఎదురు చూసేలా ఉండరాదని సూచించారు. ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది తప్పకుండా డ్రెస్ కోడ్ తో ఉండాలని సూచించారు. పర్యటనలో డా. రమ్య, ఫార్మసీస్ట్ సంధ్య, ఏ ఎన్ ఎం లు కృష్ణ ప్రియ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**నేరేడుచర్ల, విశాలభారతి:** ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఐదు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తారని కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో 13 వార్డులలో, ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్ రెడ్డి , కౌన్సిలర్స్, షేక్ భాష, కుంకు సులోచన ,మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ కుంకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విజయలక్ష్మి మరణం తీరని లోటు

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట ప్రముఖ వైద్యులు, డాక్టర్ ఆదుర్తి రామయ్య సతీమణి విజయలక్ష్మి మరణం వారి కుటుంబానికితీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందిన ఆదుర్తి విజయలక్ష్మి మృతదేహాన్ని సిపిఎం జిల్లా కమిటీఆధ్వర్యంలో సందర్శించి పులమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో డాక్టర్ ఏ.పీ. విట్టల్ పేద ప్రజలకు సేవ చేసేందుకు ప్రజా వైద్యశాలను ప్రారంభించారని, ఆ వైద్యశాల ఎన్నోదశాబ్దాలుఈ ప్రాంత ప్రజలకువైద్య సహాయాన్ని నిస్వార్థంగా అందించారని అన్నారు. విటల్ అనంతరం వారి సహోదరుడు అయిన డాక్టర్ రామయ్య ప్రజా వైద్య సేవలను కొనసాగిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. వారి కుటుంబానికిసిపిఎం పార్టీకి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అనేక సంవత్సరాలు పార్టీకి సానుభూతిపరుడుగా ఉంటూ అనేక సందర్భాలలో పార్టీకిడాక్టర్ రామయ్య కుటుంబం సహాయ, సహకారాలు అందించింది అన్నారు. డాక్టర్ రామయ్యభార్య విజయలక్ష్మి మరణించడం దురదృష్టకరమని వారి కుటుంబానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పక్షాన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, నాయకులు చెరుకు సత్యం, మామిడి సుందరయ్య, డాక్టర్ సూర్య నారాయణ పాల్గొన్నారు.

# ప్లాట్ల అమ్మకాలు నిలిపివేయాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి సక్రు డిమాండ్**




**మహబూబాబాద్ , విశాలభార తి:** స్థానిక గార్ల పట్టణంలో కబ్జాదారులు అక్రమంగా ప్రభుత్వ ఆబాది/శిఖం భూములను ఆక్రమించుకొని, ఇష్టారాజ్యంగా చదును చేసి,ప్లాట్లుగా విభజించి, ఆర్.బి మెయిన్ రోడ్డు దాకా విస్తరించి, నేడు అమ్మకాలకు పెట్టి, కోట్ల ధనం కొల్లగొట్టజూస్తున్నా, వివిధ సంఘాల వారు ఈ విషయమై ఆందోళనలు చేస్తున్నా, రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుండటం విచారకరం. ఆర్.బి ప్రధాన రహదారి గుండా ప్రయాణిస్తున్న అధికార గణం,ఆర్భాటంగా ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ దందాను మాత్రం చూసిచూడకున్నారు. అధికారుల ఆమ్యామ్యాలకు, ఈ దిశగా సాగుతున్న ప్రజాపోరాటాలు నీరుగారతాయనేది అభూతకల్పన, తక్షణం జిల్లా కలెక్టర్ గారు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడి, మండల రెవెన్యూ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల మా పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమై, ఎర్ర జెండాల పాతి, నిరుపేదలకు యిట్టి భూమి, పంపిణీ కార్యక్రమం చేబడతామని హెచ్చరిస్తున్నాము.

# మాదిగల అస్తిత్వం కోసం పోరాడుదాం

**అవులూరి సత్యనారాయణ**



భద్రాచలం, విశాలభారతి: ఇంటిలెక్చువల్ ఫామ్ ఫర్ మాదిగస్ ఇంటర్నేషనల్ (ఇన్ఫార్మ్) రాష్ట్ర కమిటీ సభ్యులు అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. మాదిగలు మాదిగ ఉప కులాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతంలో తరతరాలుగా జీవిస్తా ఉన్నారని ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రాంతం ఫిఫ్త్ షెడ్యూల్ కావడం వలన మాదిగలకు రిజర్వేషన్ కల్పిస్తూ కొండ గిరిజనులుగా పరిగణలోకి తీసుకున్నారని ఆనాడు మాదిగలు మాదిగ ఉప కులాలు ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాల్లో పూర్తిగా వెనకపాడు తనం ఉన్నందున బ్రిటిష్ కాలం నందు మాదిగలను కొండ గిరిజనులుగా గుర్తించి రిజర్వేషన్లు కల్పించారని తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల్లో మాదిగలను మాదిగ ఉపకులాలను కొండ గిరిజన నుంచి తొలగించారని దానివలన మాదిగలు ఉనికిని కోల్పోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అందుకనే మాదిగల అస్తిత్వం కోసం మనుగడ కోసం ఉద్యమాలు తెలంగాణ ఆంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లో ఊపందుకున్నాయని ఆనాడు. కొండ గిరిజనులుగా ఉన్న గుర్తింపును పునరావృతం చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటుగా సర్వ అధికారాలు మాదిగ మాదిగ ఉపకులాలకు దక్కాలని దాని కోసం ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని లేదంటే భవిష్యత్ తరాల వారికి రిజర్వేషన్లు అంతరించి పోతాయని ఇప్పటికే భూమి విద్య ఉద్యోగం ఉపాధి వంటి రంగాల్లో అన్యాయం జరుగుతుందని అందుకనే ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో బ్రతకాలంటే హక్కులు రక్షించబడాలంటే ఉద్యమం ఒకటే మార్గమని ఆయన పేర్కొన్నారు.

# జగన్ పథకాలే పేదలకు శ్రీరామరక్ష

**గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి**



**భద్రాచలం, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని జగన్ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షని గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషిగా అభిమానం సురుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. విద్యను నిరుపేద విద్యార్థిని విద్యార్థుల కు అందుబాటులో ఉంచిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని. ప్రతి గ్రామంలో పేదరికంతో అల్లాడిపోతున్న అణగారిన వర్గాలకు పెద్దన్నల వెన్ను తట్టి ధైర్యాన్ని చెప్పి ఆర్థిక భారాన్ని రూపుమాపిన ఏకైక నాయకుడని ఆయన అన్నారు గత టిడిపి ప్రభుత్వం అడ్డగోలు పథకాలు పెట్టి ప్రజలను నట్టేట ముంచిందని ఆంధ్రప్రదేశ్ ని అప్పుల ఆంధ్రగా మార్చిందని ఆయన ఎద్దేవా చేశారు. జగనన్న పాలనలో భూమి విద్య ఉద్యోగం ఉపాధి వంటి రంగాల్లో నిరుపేద కుటుంబాలను ఆదుకున్న ఘనత జగనన్నకే దక్కుతుందని ఆయన కొనియాడారు రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపి మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. చిన్న సన్నకారు రైతులు ఇవ్వాళ వ్యవసాయం చేసుకుంటూ హాయిగా నిద్రపోతున్నారని దానికి కారణం జగనన్న చేయవుతేనని ఆయన తెలిపారు. పిల్లలనుండి పండు ముసలి దాకా జగనన్న కాపాడుకుంటూ వస్తున్నారని మరలా జగనన్న సీఎం అయ్యేందుకు ప్రజలు ఆయనకు ఓటు వేసి గెలిపించి మళ్లీ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రిలీఫ్ సెంటర్ ను ప్రారంభించిన డాక్టర్ రామచంద్రనాయక్

**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలోని స్వామి హాస్పిటల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్ ను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ఫిజియోథెరపీకి రోజురోజు డిమాండ్ పెరుగుతుందని,సర్జరీ ఏదైనా చిన్న చిన్న నొప్పులకే ప్రజలు ఫిజియోథెరఫీ వైపు ఆసక్తి చూపుతున్నారని, 50 శాతం మంది ఫిజియోథెరపీ మీదనే ఆధారపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్ లో ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చిన్న చిన్న నొప్పులకే టాబ్లెట్లు వేసుకోకుండా ఫిజియోథెరపీ చేయించుకుంటే చాలా మంచిదని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ దుర్గ ఫిజియో సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ ,కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి ,షేక్ అఫ్జల్, షేక్ తాజుద్దీన్ , ఎండి అప్సర్ ,గుగులోతు రవి నాయక్ ,గుగులోతూ అమృ నాయక్, తప్పెట్ల మహేష్ , దామెర్ల ప్రవీణ్ కుమార్, దామెర్ల పరశురాములు,మూడ్ శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పూలేకు ఘన నివాళులు

**దేవరుప్పుల, విశాలభారతి:** సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రం ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో, కడవెండి గ్రామంలో వేరువేరుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం యాదగిరి మాట్లాడుతూ భారతదేశంలో బాలికల కోసం మొదటి బాలికల పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని అన్నారు. చదువులో మహిళలకు నిషేధం ఉన్న రోజుల్లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గాంచారన్నారు. అణగారిన వర్గాల కోసం ఆమె అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింత ఏకలవ్య బౌద్ధ రాష్ట్ర అధ్యక్షులు భారతీయ బౌద్ధ ఉపాసక్ మహాసభ, గోడిశాల రాములు, చింత మైసయ్య, జోగు కొమురయ్య, జోగు మల్లేష్. కడవెండి గ్రామం నుండి నక్క సంధ్య భాషిపాక అరుణ రమేష్ దరగాని అశోక్ భాషిపాక స్రవంతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నివాళి అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, విశాలభారతి:** నిర్మాల గ్రామానికి చెందిన మండల యువజన నాయకులు మేడ రాందయాకర్ తండ్రి నిన్న ప్రమాద వశాత్తు గాయపడి చనిపోయిన తరుణంలో రాంనర్సయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు . కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,సీనియర్ నాయకులు ఏల సుందర్ BC సెల్ మండల అధ్యక్షుడు మేకల. సంపత్ SC సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు,మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,మేడ. రాంచెందర్,మైసయ్య తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి

**సంజయ్ దాస్ గౌడ్**



చిట్యాల, విశాలభారతి: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి రాజకీయ కోణం, అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకతను పాటించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ లోని పదవవార్డు లో జరుగుతున్న 'ప్రజా పాలన' కార్యక్రమం లో సంజయ్ దాస్ గౌడ్ ధరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం 250 గజాల స్థలాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యం మంచిదేనని కానీ 2009 నుండి 2014 వరకు కేసులు నమోదు అయిన వారినే కాకుండా తెలంగాణ రాష్టం కోసం 2001 సంవత్సరం నుండి 2012 సంవత్సరం వరకు ఉద్యమంలో పాల్గొని కేసులు నమోదు కావడం తో పాటు జైలు కు వెళ్లిన వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే ఉద్యమ కేసులు నమోదై,జైలు కు వచ్చి ఈ మధ్య కాలం లో చనిపోయిన తెలంగాణ ఉద్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే పథకాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ శిలువేరు మౌనిక శేకర్, కాంగ్రెస్ యువజన నాయకులు కొసనం అశోక్, అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**సంకెపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి దర్శన్**

**షాబాద్, విశాల భారతి:** ప్రజలు ఈనెల 6వ తేది వరకు ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవాలని సంకెపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి దర్శన్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు ఆరుగ్యారంటీలపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

# నలభై సంఘాలకు పైగా బట్టలు ఇవ్వలేదు

- పాత కమిటీని వెంటనే రద్దు చేయాలి
- కొత్త కమిటీని వేసేందుకు సిద్ధపడాలి
- సూర్యాపేట సీనియర్ పాస్టర్లు



**సూర్యాపేట, విశాలభారతి:** ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద వాళ్లకు ప్రభుత్వం వారు ఇచ్చిన క్రిస్మస్ దుస్తులను సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 40 మంది కి పైగా పాస్టర్ల సంఘాలకు దుస్తులు అందలేదని సీనియర్ పాస్టర్లు రెవరెండ్ డాక్టర్ సాల్మన్ రాజు,జాన్ మార్క్,జాన్ పాల్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కూడా చాలాసార్లు ఇలాంటి సందర్భాలు జరిగాయని తమ సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నామని అన్నారు. అంతగా సంఘాలు లేని వాళ్లకు ఎక్కువ సంఖ్యలో బ్యాగులు పంచుకొని పెద్ద సంఘాలకు తక్కువ సంఖ్యలో బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ ప్రస్తుతం నాయకత్వం వహించిన వాళ్లు అవగాహన లేక నిర్వహిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా సూర్యాపేట పట్టణ నియోజకవర్గ కమిటీలు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లే నాయకత్వం వహించడం కాకుండా వెంటనే ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీలను రద్దు పరచి కొత్త కమిటీలు వేసేందుకు సూర్యాపేట నియోజకవర్గ పట్టణ పాస్టర్ లందరూ సంసిద్ధం కావాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వాళ్లు ఎవరూ పట్టించుకోకపోవడంతో తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఇది చాలా మంది పాస్టర్లకు ఇష్టం లేదని తెలిపారు.బట్టల పంపిణీ విషయంలో పీస్ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమాల విషయంలో తప్పనిసరిగా లెక్కలు చెప్పాల్సి ఉంటుందని వారు అన్నారు.పాత కమిటీ రద్దు కాకపోతే కొత్త కమిటీని తామే వేసేందుకు అందర్నీ సమయాతపరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ పాస్టర్లు రెవరెండ్ గాబ్రియల్, రెవరెండ్ హజరియా, రూబెన్ రెవరెండ్, బాబురావు, ప్రేమ్ కుమార్, స్వర్ణన, రాజు, సుధాకర్ పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గద్దల

**ఆశ్వాపురం, విశాలభారతి:** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దైవ దర్శనానికి వచ్చిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా పిడమర్తి రవి దంపతులను మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో ఉన్నత పదవి చేపట్టాలని ఆ శ్రీసీతారామ ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహా రావు పాల్గొన్నారు.



## సీఎం ఆర్ సేకరణను వేగ వంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్**

**మిర్యాలగూడ, విశాలభారతి:** ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు అప్పగించిన ధాన్యానికి సంబంధించి సీఎంఆర్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం సీఎంఆర్ అంశంపై మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో రైస్ మిల్లర్లతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం ఆర్ పెండింగ్ కు గల కారణాలు, సేకరణ ప్రక్రియ ఆలస్యం వెనుక అధికారులకు మిల్లర్లకు మధ్య తలెత్తుతున్న సమస్యలపై సమీక్షించినట్లు చెప్పారు. ప్రభుత్వం విధించిన గడువులోగా సీఎంఆర్ ను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ ప్రెసిడెంట్ గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భోగవెల్లి వెంకట రమణ చౌదరి, ఆర్డీవో చెన్నయ్య, డీఎం నాగేశ్వర రావు, డీఎస్ వో వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిటి జావేద్ ఉన్నారు.



## ప్రజల వద్దకే పాలన

**ఎమ్మెల్యే మందుల సామేల్**

**నూతనకల్ ,విశాలభారతి:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వర్గానికో, ఒక వ్యక్తికో సంబంధించిన ప్రభుత్వం మాది కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ అభయస్తం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనది అని, ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని, ప్రజలు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా నూతనకల్ మండలం తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు జనవరి 8వ తారీఖు నుండి ఎస్సారెస్పీ కాలువ నీటిని విడుదల చేస్తామని తుంగతుర్తి తాలూకాలో ఉన్న అన్ని మండలాలకు గ్రామాలకు సాగు నీరు అందేలాగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కరుణ శ్రీ, ఎంపీపీ బూరెడ్డి కళావతి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ రమా, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, తాహాసిల్దార్ శ్రీనివాస్ తదితరలు అధికారులు పాల్గొన్నారు.



## టైమ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, విశాలభారతి:** ఏ వృత్తులు చేపట్టిన విద్యార్థులైన టైమ్ ను సద్వినియోగం చేసుకుంటూనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో టీఎస్ యూటీఎఫ్ మిర్యాలగూడ డివిజన్ క్యాలెండర్ ను అవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఇతరులు రూపొందించిన క్యాలెండర్లు ఆయా రంగాల్లోని నిపుణులను, విధులను నిర్వర్తించే శాఖలను సమాజానికి పరిచయం చేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాస చారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాసరెడ్డి, అడావత్ చిన వెంకన్న, చంద్రశేఖర్, మండల శాఖ బాధ్యులు, వేదశ్రీ, కాట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సామ సైదులు, దాశివ, కే నాగయ్య, పులి సత్యనారాయణ,
శ్యాం కుమార్ ఉన్నారు.



## ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్**

**నూతనకల్, విశాలభారతి:** మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనకల్ మండలం లోని 17 గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసించడానికి చాలా దూర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది అని,ప్రవేట్ జూనియర్ కళాశాలలోని అధిక ఫీజుల వలన పేద విద్యార్థులు విద్యకు దూరం కావడం జరుగుతుంది కావున పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నూతనకల్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ కి వినతి వినతి పత్రం అందిచడం జరిగింది అని దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్క సైదులు, వాసుదేవ రెడ్డి, జటంగి గణేష్, మల్లయ్య,ఇరుగు కిరణ్, నెల్లుట్ల మహేష్, మోహన్ నాయక్, మరికంటి అశోక్, బంటు బద్రి, క్రాంతి, ప్రవీణ్, పాల్వాయి నాగరాజు, దిలీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలి

- డేటా ఎంట్రీకి 489 బృందాలు
- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ నియోజక వర్గాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 489 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని , డేటా ఎంట్రీ ఆపరేటర్ల కు 5వ తేదీన కలెక్టరేట్ నందు డేటా ఎంట్రీ విధివిధానాలపై ఉదయం 10.30 కి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రజాపాలన చివరి రోజు వరకు దాదాపు 4 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 475 జి.పి లకు గాను 389 బృందాలు అలాగే ఐదు మున్సిపాలిటీలు 100 బృందాలు నియమించామని పేర్కొన్నారు. డేటా ఎంట్రీలో ఎక్కడకూడా ఇబ్బందులు తలెత్తకుండా ఎంట్రీ ఆపరేటర్ల మౌలిక సదుపాయాలు కల్పించాలని 5వ తేదీన నియోజక వర్గ మండలాల వారీగా సబందిత అధికారులతో వెబెక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని ముందుగా 6.00 గంటలకు హుజూర్ నగర్, కోదాడ 6.45, సూర్యాపేట 7.30 అలాగే తుంగతుర్తి 8.15 గంటలకు కాన్ఫరెన్స్ ఉంటుందని ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, కౌంటర్ ఇంఛార్జ్‌లు తప్పక పాల్గొనాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో జెడ్.పి. సి.ఈ. ఓ సురేష్ కుమార్, డిఆర్డిఓ. కిరణ్ కుమార్, డి.పి.ఓ యాదయ్య, సి.పి.ఓ జి. వెంకటేశ్వర్లు, డి డబ్ల్యూ వో జ్యోతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
5
శుక్రవారం,
05.01.2024
హైదరాబాద్

# సిద్ధాపూర్ అసైన్డ్ భూముల అవకతవకలపై విచారణ జరిపించండి

- 331ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు సంగతి తేల్చాలి.
- రెవెన్యూ మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వినతి.



షాద్ నగర్, విశాలభారతి: షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం సిద్ధాపూర్‌లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూముల పంపిణీలో గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవకతవకలపై
విచారణ జరిపించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం పురస్కరించుకొని పూల బొకే, స్వీట్స్ ఇచ్చి శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మంత్రితో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని సిద్ధాపూర్ అసైన్డ్ భూముల వ్యవహారాల గురించి చర్చించారు. గ్రామంలోని సర్వే నెంబర్ లు 252,278,361నెంబర్ లలో దాదాపు 330 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని అప్పటి మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, అంతకుముందు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం నిరుపేదల అసైన్డ్ భూములు సేకరించబడ్డాయని ఆ తర్వాత ఐటి హబ్ అంటూ మాట మార్చారని అసలు పేదల భూములను ఎందుకు లాక్కోవాల్సి వచ్చింది? ఎవరి కోసం? సేకరించాల్సి వచ్చిందో? దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం నెగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఈ అంశాలలో లోతుగా విచారణ జరిపితే అనేక కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని ఎమ్మెల్యే కోరారు.వెంటనే స్పందించిన మంత్రి రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ కు దీనిపై విచారణ జరిపించాలని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ కార్యదర్శి నవీన్ మిట్టల్ తో ఎమ్మెల్యే శంకర్ సమావేశం అయ్యారు.సిద్ధాపూర్ అసైన్డ్ భూముల వ్యవహారంలో అక్రమాలకు తావులేకుండా ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తమని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, విశాలభారతి:** అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభయ హస్తం స్కీమ్ లను అందజేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా వేములపల్లి, శెట్టిపాలెంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ఏకపక్షంగా సంక్షేమ పథకాలను వర్తింప చేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీసిందని అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ స్కీమ్ ల వర్తింపుకు అన్ని పార్టీలతో గ్రామ కమిటీలను వేసి అధికారుల సహకారంతో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నామన్నారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఎంపీటీ సీ చల్లభట్ల చైతన్య, పల్లా వీరయ్య, ఎంపీడీవో జానయ్య, నిర్మల దేవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల క్రుపయ్య, మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి ఉన్నారు.



# టోర్నమెంట్‌ను ప్రారంభించిన వాణి శ్రీకాంత్ రాజ్

**నూతనకల్ ,విశాలభారతి:** క్రీడ పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. గురువారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పెరియార్ క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయని, అంతేకాకుండా ప్రతి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, సుధాకర్, విద్యాసాగర్, నాగమల్లు, రమేష్, అన్వేష్, సతీష్, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కల్వకుర్తి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి మంచి స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో తాహాసిల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో అధికారులు గ్రామ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమం ద్వారా నిజమైన లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమ్మ గోని రవి గౌడ్, కోఆప్షన్ గుమ్మకొండ బాల్ జంగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఏముక రవి, మహేందర్, పెరుమాల శ్రీశైలం, బాల్ రాజ్ , సావుకారి మల్లయ్య, బీరయ్య సాయి, గణేష్, మహేష్, రమేష్ ,మహేష్, జంగయ్య, రాజు, ప్రభాకర్, శ్రీశైలం, పరమేష్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తకొండ జాతరను విజయవంతం చేయాలి

- అధికారులతో జాతరపై సమీక్ష సమావేశం
- అధికారుల సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలి
- రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి,విశాలభారతి:**
మండలంలోని ఉత్తర తెలంగాణ లో ప్రసిద్ధిగాంచిన కొత్త కొండ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత జాతర విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా ఉన్నతాధికారులతో జాతరపై అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు. ముందుగా ఆలయానికి వచ్చిన మంత్రి కి ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘనసాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మంత్రి గోపూజ చేశారు. తదుపరి స్వామి వారిని దర్శించుకున్నాక పట్టు వస్త్రాలు సమర్పించి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్ది రోజుల్లోనే మేడారం సమ్మక్క సారలమ్మ ,ఐనవోలు మల్లన్న ,కొత్త కొండ వీరభద్ర స్వామి జాతరలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని అన్నారు. సమావేశంలో పాల్గొన్న సంబంధిత శాఖలు పోలీస్, ప్రజా ఆరోగ్య,ఆర్టీసీ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్తు ,పంచాయితీ ,ఎంపీడీవో, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ ఎక్సైజ్, అగ్నిమాపక, పర్యాటక ,అన్ని రకాల శాఖల అధికారులతో జాతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని వారికి సూచనలు సలహాలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వీరభద్ర స్వామి జాతరను సక్సెస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, దేవదాయ ధర్మదాయ శాఖ ఏసి సునీత, డీసీపీ బార్లీ , ఏసీపి డేవిడ్ రాజ్, డిపిఓ జగదీష్, ఆర్టిసి శ్రీలత, టీఎస్ ఎన్పీడీసీఎల్ సమ్మయ్య పాల్గొన్నారు.







# నేటి నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం.**

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేములనర్వలోని నంబయ్య గుట్టపై వెలిసిన శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 5 శుక్రవారం నుంచి 9వతేది మంగళవారం వరకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కటికె మంజులమల్లేష్ యాదవ్ తెలిపారు.బ్రహ్మోత్సవాలకు ఆలయంను అందంగా ముస్తాబు చేశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దేవాలయం వద్ద 5న అంకురార్పణ, 6న శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం, 7న రథోత్సవం, 8న బండ్లు తిప్పే కార్యక్రమం, 9న చక్రతీర్థంతో ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

# ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి

**ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్**



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ.. పాఠశాలలో గత మూడు నెలల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా గణితం సబ్జెక్టు చెందిన టీచర్ బదిలీ కావడంతో ఇంతవరకు పాఠశాలలో ఎవరిని నియమించలేదని అన్నారు. దీంతో విద్యార్థులు బోధన పరంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు పవన్ రెడ్డి, సంతోష్, ప్రనిత్, సాయి పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ

**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బాబాపూర్,పూరణిపేట్ ,సింకిద్రాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వర్, తహసీల్దార్ వెంకటరమణ,ఎంపిఓ గంగామోహన్,ఎపిఎం శ్రీనివాస్, ఎఎస్సై చిరంజీవి, సర్పంచ్లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్.. పేదల సంక్షేమం కోరే పార్టీ

- అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తాం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ హయంలో అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తు గ్రామసభతో పాటు కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం 6 గ్యారంటీల పథకాలు వివిధ డిక్లరేషన్ల పథకాలు, వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. అనంతరం కడ్తాల్, తలకొండపల్లి, అమనగల్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అధిక సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక తహశీల్దార్ ముంతాజ్ బేగం, జడ్పిటిసి దశరత్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలలను సద్వినియోగం చేసుకోవాలి

**సైదాపూర్ తాసిల్దార్ దూలం మంజుల**

**సైదాపూర్, విశాల భారతి:** ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసి ప్రతి తరానికి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సైదాపూర్ తాసిల్దార్ దూలం మంజుల కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మంజుల మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి 6 హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలలో ప్రజాపరిపాలన సమావేశాలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేని లబ్ధిదారులు గ్రామ పంచాయతీలో సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిమల సుశీల తిరుపతి గౌడ్, రెవెన్యూ పరిశీలకులు శరత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, కాంగ్రెస్ నాయకులు గుండారం శ్రీనివాస్, పంతంగి రవీందర్, వీరగోని సదానందం, వార్డు సభ్యులు రమాదేవి, కాశపాక శారద, అమరగొండ కొమురయ్య, ఏఎన్ఎం రాజేశ్వరి, శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**షాబాద్, విశాల భారతి:** బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని షాబాద్ మండల నోడల్అధికారి, సర్దార్ నగర్ జీహెచ్ఎం లక్ష్మణ్, కుర్వగూడ గ్రామ సర్పంచ్ బుయ్యని సంధ్యా మల్లిఖార్జున్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో ఫీల్డ్ ఆఫీసర్ నవిత ఆధ్వర్యంలో పాఠశాలకు సరిగ్గా వెళ్లని విద్యార్థుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరాక్షరాస్యత నిర్మూలన, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని చెప్పారు. పిల్లలను బడిలో చేర్పిస్తేనే వారికి మంచి భవిష్యత్తును చూపిన వారిమవుతామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ఒక విద్యార్థి భవిష్యత్తు ఒక పాఠశాల నాలుగు గోడల మధ్య ఉంటుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు పంపిచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రామక్రిష్ణ, కోఆపటెడ్ మెంబర్ దాదె మహేష్, నాయకులు నర్సింహులు, వెంకటేష్, గ్రామస్తులు తదితరులున్నారు.





## ముఖ్యమంత్రికి న్యూ ఇయర్ విషెస్ తెలిపిన శ్రీనివాస్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నూతన సంవత్సరం సందర్భంగా పీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి.. ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## సుదర్శన్ రెడ్డికి న్యూ ఇయర్ విషెస్ తెలిపిన శెట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:** జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు.

## యాసంగి పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం నల్లవాగు ప్రాజెక్టు నీటి విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు యాసంగి పంటల గురించి నల్ల వాగు ప్రాజెక్ట్ నుండి ఆయకట్టు కిందికి నీరుని విడుదల చేసారు. ఆయనతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## గొట్టిముక్కల వెంకటేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**విశాలభారతి,కూకట్ పల్లి:** నూతనసంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను గురువారం కూకట్ పల్లి, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లి, ఫతేనగర్, కె పి హెచ్ బి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, మధు గౌడ్, మహేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, సతీష్, ప్రవీణ్ మరియు నియోజకవర్గం నాయకులు, మహిళా నాయకురాలు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## మీ సేవ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి

**దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఐటి, ఇండస్ట్రీస్ శాఖ**

**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షుడు జీవన్ ప్రసాద్, వ్యవస్థాపన అధ్యక్షుడు రాఘవేంద్ర రావు కలిసి తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మీసేవ సమస్యలు పైన ఒక వినతిపత్రం ఇచ్చి వారితో సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించి అతి తొందరలో మీతో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను. చేసి మీ సమస్యలు అన్నిటిని కూడా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశ్విన్, ఉపాధ్యక్షులు గుండె యాదగిరి, వ్యవస్థాపక సభ్యుడు కళ్యాణ్ పాల్గొన్నారు.







# అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా

- 6 గ్యారంటీలు అమలు చేస్తాం.
- వెలిమినేడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- `ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల,విశాలభారతి:** తెలంగాణ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలని అమలు చేస్తామని చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే 2 హామీలను అమలుచేసామని మిగిలిన హామీలను కూడా 100రోజుల లోపే అమలు చేస్తామన్నారు.ఉచిత గ్యాస్ పై అసత్య ప్రచారాలను ఎవరు నమ్మొద్దని అన్నారు. వెలిమినేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. గ్రామానికి అవసరమైన లింక్ రోడ్ల గూర్చి మంత్రి దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. గత ప్రభుత్వం గడిచిన 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా శిలాఫలకాలపై అభివృద్ధిని చూపి ప్రజలని మోసం చేసిందన్నారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేశారని అదే విధంగా ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి, బునాధిగాని, ఉదయసముద్రం, పై మంత్రుల తో రివ్యూ జరిగిందని, నల్లగొండ జిల్లా లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లని పూర్తి చేయాలని కృత నిచ్చయంతో ఉందన్నారు. ఫిలాయిపల్లి కాలువ పనులని త్వరలోనే పూర్తి చేయిస్తానని వెలిమినేడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.
అనంతరం ఎమ్మెల్యేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరధ నాయక్ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, వ్యవసాయ అధికారి గిరిబాబు,ఎస్సై ఇరుగు రవి ,ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నరసింహ,జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, బొంతల అంజిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో దరఖాస్తు దారుల సమస్యలను తెలుసుకున్న బండి రమేష్

**అవినీతికి,కబ్జాలను సహించేదని స్పష్టం**

**విశాలభారతి,కూకట్ పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా బేగంపేట అల్లాపూర్ డివిజన్లో ఆయన పాల్గొని ప్రజా అవసరాలు,సమస్యల వివరాలను తెలుసుకున్నారు, అధికారులు సహకరిస్తున్నారా లేదా అని పలువురు మహిళలను అడిగి ఆరాతీశారు, అధికారులు సహకరించకపోతే తమకు నేరుగా ఫోన్ చేయాలని బండి రమేష్ మహిళలకు తెలిపారు. ఐతే బేగంపేటలోని కొంతమంది భూదందాలు చేస్తున్నారని అదేవిధంగా కూల్చి వేయిస్తున్నారని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు,ఎంతటి వారు అయినా సరే పేదల ఇల్లు కూల్చివేస్తే సహించేది లేని లేదని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. బెదిరింపులకు పాల్పడితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. మరో వైపు అల్లాపూర్ డివిజన్ లో ప్రజాపాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు వచ్చే విధంగా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట్ రమేష్,కోప్పిశెట్టి దినేష్ కుమార్ , సతీష్రెడ్డి విట్టల్ రెడ్డి ,నరసింహ యాదవ్, సాంబశివరావు, నాగరాజ్, శ్రీధర్ ,అసద్ ,ప్రవీణ ,అజయ్, తోచర్, స్థానిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .




## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి ప్రజా ప్రతినిధులు హాజరు

**సైదాపూర్, విశాల భారతి:** బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశం హైదరాబాదులోని తెలంగాణ భవన్లో నిర్వహించారు. ఆ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు గురువారం హాజరయ్యారు. ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జీలు , ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యేలు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ లు హాజరయ్యారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు కార్యకర్తలకు నాయకులకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు కరీంనగర్ పార్లమెంట్ సీటును సైనికులుగా పనిచేసి కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన వారిలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్రెడ్డి , సర్పంచులు చందా శ్రీనివాస్, కాయిత రాములు , ఎంపీటీసీ సభ్యులు తొంట ఓదేలు తదితరులు ఉన్నారు.






## షట్కార్ ను కలిసిన ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్లో విజయకుమార్ శెట్కార్ ను ఎమ్మెల్యే పట్టోల సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఖేడ్ నియోజకవర్గం నుండి విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టిన సందర్భంగా ఆయన్ను మర్యాద పూర్వకంగ కలిసారు. ఈ మేరకు ఆయన యోగక్షేమలు అడిగి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే ఆయన సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు.

## వెన్నంపల్లిలో 'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోండి

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ సారా బుడ్ల రాజిరెడ్డి**



**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ మాజీ చైర్మన్ సారబుడ్ల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. వంటింటి గ్యాస్ రూ. 500లకే ఇస్తామని చెప్పిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తమని.. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రూ.5 లక్షలు, ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసరా పింఛన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని చైర్మన్ తెలిపారు. పెన్షన్‌కు అర్హులైన కొత్త వారు మాత్రమే చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మారుపాక తిరుపతి, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మొలుగురి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలి

- మధ్యాహ్నం నుండి రాత్రి వరకు కొనసాగుతున్న రాస్తారోకో
- మద్దతు గా విద్యార్థి సంఘాలు

**సికింద్రాబాద్, విశాల భారతి:** లేడీస్ హాస్టల్ లో భద్రత పెంచి మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలని మహిళ విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో లేడీస్ హాస్టల్ పీహెచ్డీ భవనం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దాదాపు 12 గంటలు హాస్టల్ భవనంలోనే ఉండి మహిళా విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేయగా లేడీస్ హాస్టల్ డైరెక్టర్ కి చెప్పినా పట్టించుకో లేదని దీనితో గురువారం మధ్యాహ్నం లేడీస్ హాస్టల్ ముందు రోడ్డు పై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. మహిళలు చేస్తున్న రాస్తారోకో కి మద్దతుగా AISF,SFI,PDSU సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా విద్యార్థులు మాట్లాడుతూ. గతంలో ఇదే విధంగా పలుమార్లు సార్లు జరిగిన అధికారులు ఏమాత్రం స్పందించలేదని,సుమారు 6 గంటలుగా రాస్తారోకో నిర్వహిస్తున్న వీసీ గానీ, రిజిస్ట్రార్ గానీ స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. గోడనిర్మాణం పెంచి, ముళ్ళ కంచెలను ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని, హాస్టల్ భద్రత పట్ల నిర్లక్ష్యంగా వహించిన హాస్టల్ డైరెక్టర్ ను తొలగించాలని కోరారు. రాస్తారోకోలో పెద్ద ఎత్తున పీహెచ్డీ స్కాలర్స్,మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాత్రి 8 గంటల వరకు రాస్తారోకో కొనసాగుతున్నది.

## కానిస్టేబుళ్ల భర్తీకి లైన్ క్లియర్

- నియామకంపై హైకోర్టు కీలక తీర్పు
- సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేసిన ధర్మాసనం
- 4 ప్రశ్నలపై నిపుణుల కమిటీ సాయం తీసుకోవాలని ఆదేశం



**విశాలభారతి,హైదరాబాద్:** కానిస్టేబుల్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కొట్టేసింది. సివిల్ కానిస్టేబుల్ పరీక్షలో 4 ప్రశ్నలకు మార్కులు కలపాలని సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. ఈ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది. అభ్యంతరాలున్న నాలుగు ప్రశ్నలపై నిపుణుల కమిటీ సాయం తీసుకోవాలని ఆదేశించింది. ఓయూ సాయం తీసుకొని నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చింది.నిపుణుల కమిటీ ఈ నాలుగు ప్రశ్నలపై తేల్చాకే నియామకాలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. నాలుగు ప్రశ్నలపై అభ్యంతరాలను నివృత్తి చేసి, నాలుగు వారాల్లోగా కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని పోలీస్ నియామక మండలికి హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. సివిల్ కానిస్టేబుల్ పరీక్షలో 4 ప్రశ్నలపై కోర్టుకు గతంలో అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. 4 ప్రశ్నలకు ఆప్షన్లను తెలుగులో లేనందున నష్టపోయామని పిటిషన్ వేశారు. వాడుకలో ఉన్న పదాలను ఇచ్చామని కోర్టుకు పోలీసు నియామక బోర్డు తెలిపింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# 'డెవిల్' ... నాలుగు రోజుల్లో రూ. 22.59 కోట్లు

డిఫరెంట్ మూవీస్‌ని చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న కథానాయకుడు నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలైన ఈ చిత్రం అద్భుతంగా కలెక్షన్స్‌ను రాబడుతూ దూసుకెళ్తోంది. పీరియాడిక్ మూవీగా రూపొందిన ఈ చిత్రం ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుంది. అటు అభిమానులు, ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలను కూడా సినిమా అందుకుంది. సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్ రామ్ తనదైన శైలిలో చక్కటి నటనతో అందరి ప్రశంసలను అందుకుంటున్నారు. డెవిల్ చిత్రం విడుదలైన తొలి ఆట నుంచి అమేజింగ్ రెస్పాన్స్‌ను రాబట్టుకుంది. తొలి రోజున ఈ చిత్రం రూ. 4.92 కోట్లను రాబట్టుకుంది. కొత్త ఏడాది ప్రారంభం కావటంతో సినిమా బాక్సాఫీస్ దగ్గర సూపర్బ్ కలెక్షన్స్‌ను రాబట్టుకుంటోంది. తొలి రోజు కంటే ప్రతీ రోజూ ఎక్కువగా వసూళ్లు వస్తుండటం విశేషం. అన్నివర్గాల ప్రేక్షకులను డెవిల్ మూవీ ఆకట్టుకుంటోంది. దీంతో ఈ యాక్షన్ మూవీకి రిపీటెడ్‌గా ప్రేక్షకులు వస్తున్నారు. దీంతో డెవిల్ సినిమా విడుదలైన నాలుగు రోజులకే రూ.22.59 కోట్ల కలెక్షన్స్‌ను రాబట్టింది. సంక్రాంతి రానుండంతో పాటు చక్కటి వారాంతం కలిసి రావటంతో సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఇదే స్పీడుని ఇంకా కొనసాగిస్తుందని.. వస్తున్న కలెక్షన్స్ చూస్తుంటే బాక్సాఫీస్‌కి డెవిల్‌తో సరికొత్త ఎనర్జీ వచ్చినట్టుందని ట్రేడ్ వర్గాలంటున్నాయి.

# దేవుడా.. ఏమీ ఈ అందం

అతిలోక సుందరి శ్రీదేవి అందానికి అప్పట్లో ఎంతటి వారు అయినా ఫిదా అయ్యేవారు. దేవ కన్య పాత్రలో నటిస్తే నిజంగా దేవకన్య నా అన్నంత అందంగా శ్రీదేవి మాట మరియు బాడీ లాంగ్వేజ్ ఉండేది. అందుకే అప్పట్లోనే శ్రీదేవి సౌత్ తో పాటు నార్త్ లో కూడా స్టార్ హీరోయిన్ గా నిలిచింది. ఇప్పుడు ఆమె వారసురాలిగా జాన్వీ కపూర్ తన అందంతో ప్రేక్షకులను మెప్పిస్తోంది. తల్లి వారసత్వంతో ఇండస్ట్రీలో అడుగు పెట్టినా కూడా తన అందం మరియు అభినయంతో సొంతంగా ఇమేజ్ ను సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. హిందీలో ఇప్పటికే పలు సినిమాల్లో నటించి జాన్వీ కపూర్ కమర్షియల్ గా హిట్ కొట్టలేదు. కానీ ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ కారణంగా స్టార్ హీరోయిన్ ల స్థాయిలో సోషల్ మీడియాలో పాపులారిటీని సొంతం చేసుకుంది అనడంలో సందేహం లేదు. తాజాగా జాన్వీ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చీర ను విభిన్నంగా కట్టి, లాంగ్ లెగ్ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన జాన్వీ కపూర్ లుక్స్ కి ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ వావ్ దేవుడా ఏమి ఈ అందం అన్నట్లుగా కామెంట్స్ చేస్తూ తెగ లైక్ చేస్తున్నారు. ఇక జాన్వీ సినిమాల విషయానికి వస్తే బాలీవుడ్ లో హిట్ పడకున్నా కంటిన్యూగా సినిమాలు చేస్తూనే ఉంది. ఇక టాలీవుడ్ లో దేవర సినిమా తో ఎన్టీఆర్ కి జోడీగా నటించడం ద్వారా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ లో జాన్వీ ప్రస్తుతం పాల్గొంటోంది. మరో వైపు ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ కి వినోదాన్ని పంచుతోంది





# సంతోష్ శోభన్ 'జోరుగా హుషారుగా షికారు పోదమ'

సంతోష్ శోభన్, ఫల్గుణి ఖన్నా హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'జోరుగా హుషారుగా షికారు పోదమ'. స్టోరీ క్యాట్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్.ఒరిజినల్స్ అసోసియేషన్ విత్ ఎం.ఆర్.ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సుభాష్ చంద్ర దర్శకత్వంలో ప్రవీణ్ నంబారు, సృజన్ ఎరబోలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన మోషన్ పోస్టర్, పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ బుధవారం 'ప్రేమ...' అనే మెలోడీ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. నాగవంశీ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. క్లాసికల్ టచ్‌తో సాగే ఈ పాట అందరి హృదయాలను ఆకట్టుకుంటోంది. దీంతో ఈ పాట అందరి ప్లే లిస్టులో స్థానం దక్కించుకుంటుందనటంలో సందేహం లేదు. పాటను వింటుంటే హీరోయిన్ ఫల్గుణి ఖన్నా తన మనసులో సంతోష్ శోభన్‌పై ఉన్న ప్రేమను వ్యక్తం చేస్తుంది. ప్రయాణంలో మనసులో ప్రేమ ఎలా పుట్టిందనే విషయాన్ని వివరించేలా పాట అందంగా ఆకట్టుకుంటోంది. హరిణి ఇవటూరి తనదైన శ్రావ్యమైన గొంతుతో పాడిన పాట వినసొంపుగా ఉంది. దినేష్ కక్కెర్ల ఈ పాటను రాశారు. అలాగే పాటలోని రాజస్థానీ లిరిక్స్‌ను రాజేష్ కొలర్జ చక్కగా సమకూర్చారు. లిరికల్ వీడియోలో కేవలం పాట మాత్రమే కాకుండా మధ్యలో వచ్చే గ్లింప్స్, మ్యూజిక్ మేకింగ్ ప్రాసెస్‌ను చూపించారు. ఇది అందరినీ మెప్పిస్తోంది. ప్రేమ, భావోద్వేగాలను ఈ పాట చక్కగా ఎలివేట్ చేస్తోంది.

# ఫిబ్రవరి 2న 'బూట్ కట్ బాలరాజు'

'బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్ లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్ & కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో అందించిన ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమా పై క్యూరియాసిటీ పెంచింది. తాజాగా మేకర్స్ సినిమా విడుదల తేదిని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.



# ఫిబ్రవరి 2న గ్రాండ్ గా విడుదలకు సిద్ధమైన గేమ్ ఆన్



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన చిత్రం 'గేమ్ ఆన్'. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ...గేమ్ ఆన్ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలకు, టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలో మిగతా పాటలు, ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్ గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. రథం చిత్రంతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న గీతానంద్ ఈ చిత్రంతో హీరోగా నెక్స్ట్ లెవల్ కు వెళ్తాడన్న నమ్మకం ఉంది. అలాగే నేహా సోలంకి తన అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుంది. దర్శకుడు దయానంద్ కథ చెప్పిన దానికన్నా కూడా చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చింది. ఈ చిత్రం కోసంమంచి స్టార్‌క్యాస్ట్ తీసుకున్నాం. కీలక పాత్ర పోషించిన మధుబాల గతంలో ఉన్నడూ చేయని పాత్ర ఇందులో చేశారు. న్యూఏజ్ కథతో రూపొందిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుంది. 'కార్తికేయ 2'తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య మీనన్ ఈ సినిమాలో కూడా ఓ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో నటించాడు. ప్రజంట్ విభిన్నమైన కథలతో వచ్చే చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఆ కోవలో వస్తోన్న మా చిత్రాన్ని కూడా ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం` అన్నారు. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ ''ఈ చిత్రంలో పాత్రలన్నీ గ్రే షేడ్‌లో ఉంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుంది. తన జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి ,రియల్ టైమ్ సైకలాజికల్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు? గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరించాడు? అసలు ఆ గేమ్ ఎంచుకోబడడానికి కారణం ఏమిటి? ఈ గేమ్ ఎవరు ఆడిస్తున్నారు? అనే అంశాలతో 'గేమ్ ఆన్' సినిమా తెరకెక్కింది. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. కచ్చితంగా మా సినిమా ప్రేక్షకులకు న్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందన్నారు.

# 'కెప్టెన్ మిల్లర్' నుంచి పవర్ ఫుల్ పాట విడుదల



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'కెప్టెన్ మిల్లర్ అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునే పీరియాడిక్ యాక్షన్ డ్రామా. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం థర్డ్ సింగిల్ 'ఘోర హర' పాటని విడుదల చేశారు. సెన్సేషనల్ కంపోజర్ జివి ప్రకాష్ ఈ పాట కోసం పవర్ ప్యాక్డ్ నెంబర్ ని స్కోర్ చేశారు. రాకేందు మౌళి రాసిన ఇంటెన్స్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ ఈ పాటని హై ఎనర్జీ వోకల్స్ తో ఆలపించారు. పాటలో వింటేజ్ విజువల్స్ అద్భుతంగా వున్నాయి. ధనుష్ , శివ రాజ్ కుమార్ ల ప్రజెన్స్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. ఈ పాటలో ధనుష్ , శివ రాజ్ కుమార్ కలిసి డ్యాన్స్ చేయడం కన్నుల పండగలా వుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.